Regd. No.
H. NL. 18
సంపుటి: 56
సంచిక: 6

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

8-2-85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.


# కాంగ్రెస్ తనగోతి తానే త్రవ్వుకుంటూంది!

కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా చూస్తుంటే కంపరం పుడ్తూంది, కలవరం కల్గుతూంది, కోపావేశం పెల్లుబుకుతూంది. ఆశ్చర్యం, ఆవేదన, ఆందోళన ముప్పిరిగా పెనవేసుకుంటున్నాయి. నూరేళ్ళ మహోన్నత చరిత్రతో పండిన కాంగ్రెసు మహాసంస్థకు కడకీ దుర్దశ ప్రాప్తించిందా అని కంటనీరొలుకుతూంది. రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ తనగోతి తానే త్రవ్వుకోబోతూందా అనే అనుమానం ముసురుకొస్తూంది.

ఒకనాడు కాంగ్రెస్‌కు కంచుకోట అనిపించుకున్న రాష్ట్రం; దేశమంతా కాంగ్రెస్‌కు ఎదురుతిరిగినవాడు ఇందిరా గాంధీని అభిమానించి, కాంగ్రెస్‌కు అండగా నిలిచిన రాష్ట్రం, స్వయం కృతాపరాధంగా కాంగ్రెస్ అధికారం కోల్పోయినా, అభిమానం చలించని రాష్ట్రం, తిరిగి కాంగ్రెస్‌కు పట్టాభిషేకం చేయడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతున్న రాష్ట్రం.

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం ఎంత జాగ్రత్తగా జరగాలి;

**మా రాజకీయపరిశీలకుడు**

ఎంత మెళకువగా చేయాలి; ఎంత చాకచక్యంతో, ఎంత రాజకీయ చతురతతో జరగాలి; పోయిన ప్రతిష్ఠను రాబట్టుకోవాలి; చేజారిన అధికారాన్ని తిరిగి పొందాలి; అర్థబలం, అంగబలంతో పాతుకపోయిన తెలుగుదేశంపార్టీని ఎదిరించాలి, టక్కుటమారాలతో చిత్రవిచిత్ర వేషాలతో బూటకపుమాటలతో ప్రజల్ని వలలో వేసుకుంటున్న 'నటసార్వభౌమ జీ' ఎదుర్కొగలగాలి.

చిన్నపనేమీకాదు. తన శక్తియుక్తులన్నిట్నీ కూడగట్టి కేంద్రీకరించి మోహరించవలసిందే పరిస్థితి. అన్నిరాష్ట్రాలు ఒకఎత్తయితే, ఆంధ్రప్రదేశ్ ఒక్కటే ఒకెత్తుగా పోరాడవలసిందే. పోరాడగల్గే అభ్యర్థులను నిర్ణయించవలసిందే విజయం సాధించడం సులువుకాదు.

ప్రధాని రాజీవ్ (అభ్యర్థుల ఎంపికకు పదిసూత్రాలు నిర్ధారించారు; ఆ సూత్రాలను తుచతప్పకుండా పాటిస్తామన్నారు. కానీ జాబితా చూస్తుంటే ఆ సూత్రాలను ఏధర్మశాస్త్రంలో పారుసుకున్నారో అర్థం కావడంలేదు. పరిశుద్ధమైన చరిత్రగల్గిన వారికే యిస్తామన్నారు; సిమెంట్ కుంభకోణంలో, అవినీతిఅర్థవలో కాకలుదీరిన నాగారెడ్డివంటి హేమాహేమీలకిచ్చారు. ఫిరాయింపుదారులను దరిదాపులకుకూడా చేరనివ్వరన్నారు. కానీ మొన్నటికిమొన్న తెలుగుదేశంనుంచి భాస్కరరావుపార్టీకి, అక్కడినుంచి కాంగ్రెస్‌లోకి మారిన జీవన్‌రెడ్డివంటివారికిచ్చారు. అంతేకాదు; చెన్నారెడ్డి పార్టీనుంచి ఎప్పుడు కాంగ్రెస్‌లో వచ్చిచేరారో కూడా తెలియని ముకాశరావుకు యిచ్చారు.

పార్లమెంటుకో టికెట్టోయినవారికెవరికి ఇవ్వకూడదనుకుంటే అమరనాథ్‌రెడ్డి, సాంబశివరాజు ఎవరు? పార్టీకి అవిధేయులైన వారికివ్వకూడదనుకుంటే, కృష్ణాజిల్లా రాజకీయాలలో తెలుగుదేశంతో దోబూచులాడి, కాంగ్రెసునునట్టేట ముంచిన చనుమోలు వెంకటరావు కెట్లా ఇచ్చారు?

అసలు ఏ కొలబద్దనుపయోగించి అభ్యర్థులను నిర్ణయించారో ఎవరికైనా అంతుపట్టుతున్నదా, మనుషుల్ని సంప్రదించి,

—కొరవ 8 వ పేజీలో

**ప్రజలతో సంబంధం ఉన్న నాయకులు పనికిరాకుండా పోయారు! ఫిరాయింపుదారులు అవినీతికి పడగలెత్తినవారు అనామకులు అర్భకులు అభ్యర్థులయ్యారు!**





ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మధుపాన ప్రియులకు. మాంసాహార భోక్తలకు పూర్తి సంతృప్తినిస్తూ అచిరకాలంలోనే అందరి ఆదరాభిమానాలకు పాత్రమైన

బ్లాక్ డాగ్ (ఏ.సి.)

బార్ అండ్ రెస్టారెంట్

జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు.

ప్రారంభించి 8-2-85 తేదీకి సంవత్సరం గడచిన శుభసంవత్సరంతో అందరికీ మా హృదయపూర్వక

శుభాకాంక్షలు

పెళ్ళిచేసుకోబోతూ తాళిబొట్టు మరచిపోయినట్టు

# జి. ప. బడ్జెట్ సమావేశంలో బడ్జెట్ మరచిపోయారట!

ఎమ్మెల్యేలా - చిరునామా లేని కాండా కోతి; ఎంపీలా - ముగ్గురు ఒక్కరైతై, ఆ ఒక్కరూ పార్లమెంటు దర్బంలో పల్లగా మునిగితేలుతుండి పోయె, ఇక జిల్లాపరిషత్తు సమావేశం చప్పగా చప్పగా నీరసంగా విప్పాకంగా ఉంటుందని అనుకోవడంలో తప్పులేదు; కానీ అల్లా కాకపోవడమే ఆశ్చర్యం! జి. ప. లో ప్రతిపక్షమున్నది. ఇప్పటి పార్లమెంట్ మాదిరి. బొత్తిగా పూర్వపక్షి మైనోగా, అధికార పక్షానికి పల్లేరుమీద బుడిగదిక అవుతుందని అనుకున్నాము గానీ, అల్లాకాలేదు; పరకదా, అధికార పక్షం ఒకటికివాడుగ సార్లు చేసినతప్పుల ఒప్పుకొని పరిదిద్దుకొని, ప్రతిపక్షసభ్యుల సవాళ్లకు తలొగ్గాల్సివచ్చింది!

చేర్మెన్ డాక్టర్ చెంచెన్నయ్య తన అధ్యక్షత్వాన్ని, అనవర్తకమ ఇంకా వగైరా వగైరాలను ఈ సమావేశంలో పరోకసారి నిరూపించుకొని 'భలా చెన్నా' అని కితాబులందుకున్నాడు. కలెక్టరమ్మ ప్రశాంతంగా ప్రసన్నంగా సభ్యులకు సమాధానపరచడంవల్ల సరిపోయిందిగానీ లేకపోతే చాలచెన్నయ్య మరింత గోలచెన్నయ్య అయివుండేవాడే!

2 తేది జరిగిన ఈ జి. ప. సమావేశం శాసనసభ్యులు లేకనో, పార్లమెంటుసభ్యులు లేకనో, అధికార

**సమర్థతకు జోహార్**

సాక్షాత్తు మంత్రివరేణ్యులే గైరుహాజరు కావడంవల్లనో కళాహీనంగా కన్పట్టింది. అసలు జి. ప. సమావేశమంటే మన సమితిరాజులకు ఏ మాత్రమైనా లక్ష్యం వుందా అన్న ప్రశ్న తలెత్తుతూంది. వెంకటాచలం ఇజాదార్లి పొదలకూరు వగైరా సమితిరాజులు సమావేశానికి రాక పోవడానికి, హైదరాబాదులో టిక్కెట్ల యాత్రలకు అవినాభావ సంబంధం ఏమైనా వుందేమో తెలియదుగానీ, వచ్చిన వాళ్ళయినా తమతమ సమితుల కష్టనష్టాలను సమావేశంలో వెల్లడించలేకపోయారంటే ఏమనుకోవాలి?

ఒక్క ఉదయగిరి సమితిఅధ్యక్షుడు ఎం. వి. నారాయణరెడ్డి కోఆప్టెడ్ సభ్యుడు వి.హెచ్. మాల్యాద్రి - ఈ ఇద్దరేసమావేశాన్ని చేతిక్కించుకొని, విమర్శనాస్త్రాలతో అధికారపక్షాన్ని - అంటే చేర్మెన్ను, అధికారులను - ఉక్కిరిబిక్కిరి చేసివదిలారు. బుచ్చి-సామంతు సుబ్బారెడ్డి, రాపూరు - రాజశేఖరరెడ్డికూడా నందుజానుకొని అరాపురా ప్రశ్నలువేశారు. మొత్తంమీద ప్రతిపక్షానికి చెందినవారు తప్ప, అధికారపక్షంవారు మాత్రం మూగనోముపాటించినట్లున్నారు; కారణంబేమై యుండనోవు?

ఆదిలోనే హంసపాదమన్నట్లు సమా

—కొరవ 11వ పేజీలో

# ఏరు-ఏరుపక్కన ఊరు ఊరికి ఆ ఏటిపేరు

**ఊరు-పేరు**
**జావింటపర్తి కృష్ణరావు**

సుమతీ శతకకారుడు బద్దెన ఎప్పుడూ ఎడతెగకపారు ఏరున్నా.... చొప్పదని పూరనుండుమని నీతి బోధ చేశాడు, అంటే ఆరోజులలో అప్పటివరకు తిత నుండిపేటి నతకాలులేవు; మీట నొక్కితే నీళ్ళు కుమ్మరించే యంత్రాలు లేవు. మనుష్యులకు, పశువులకు, నదుల పక్క నివసిస్తే నీటికొరత వుండదని సుమతీశతకకారుని అభిప్రాయం.

పై అర్థంలో పరిశీలిస్తే, మనజిల్లాలో అనుగుణంగా కొన్ని గ్రామాలేర్పడినట్లు కనుపిస్తుంది. ఈ పూర్ల పక్కన పెద్ద నదులు లేనప్పటికీ చిన్నవాగులో, మంభతతంగా నీరు కనుపించడమో జరుగుతుంది.

రాపూరు తాలూకా

తోడేరు: తోడు+ఏరు- తోడు పి త అంటే సహాయకుడు, ఊరు ఏర్పడినప్పుడు ప్రజలకు సహాయకారిగా వూరుపక్కన వాగో, చిన్నఏరో; అంతర్వాహినియై వుండివుండాలి. ఇప్పుడు ఈ గ్రామం ప్రక్కన చిన్నచిన్న వాగులున్నాయి.

3) పాదేరు: ఈ గ్రామం ప్రక్కన ఒక వాగుంది, దీన్ని మొదట పైదేరు అని పిలిచేవారట, వ్యవహారదోషంలో పాదేరై వుంటుంది, పాదేరనేవూరు విశాఖజిల్లాలో కూడా వుంది. పైడి అంటే బంగారమని అర్థం

3) వాయిలేరు, వాయి అంటే నలుదిక్కులను కురియు నీళ్ళు వచ్చేదారి (బ్రౌన్య నిఘంటువు) హిస్సా వాయిలేటి పాడు అనేవూరు నెల్లూరు సమీపంలో వుంది. హిస్సా అంటే ఇనామ్ (తర్జుమా పరము) అంటే ఇనామ్ వాయిలేటిపాడు.

కోవూరు తాలూకా

పత్తేరు: పత అంటే కొత్త; ఏరు-ఏరు, పెదపుత్తేరు, చాటపుత్తేరు అనేరెండు గ్రామాలున్నాయి. ఇవి తొలుత ఒక గ్రామంగానేవుండి తర్వాత రెండుగా విడిపోయి వుండవచ్చు! ఈ ఊర్లకు సమీపంలో 'పైడేరు' అనే నదివుంది.

2) పంచేరు: పంచ - ఐదు, చేరు; ఏరు, అయిదు నదులు ఈ గ్రామం పక్కన బడునదులు కంపివుండతమో. లేదా ఐదు పాయలు అంతర్వాహినిగానో ప్రవహించడమో జరిగివుండాలి.

ఇదేప్రకారం గూడూరు తాలూకాలో చిట్టేడు: కండ్లేరు ప్రక్కన రాపూరు తాలూకాలో కలిచేడు, (కల్ల-రాయి;చేడు-ఏరు; [illegible]రాళ్ళ ఏరు) ఇందుకూరుపేట తాలూకాలో కోరూరు (కోరు అంటే పది కాని అవిఅర్థం)సూళ్ళూరుపేటతాలూకాలో కొండలేరు, పుదేరు (పుడుఏరు:-కొత్త ఏరు)తదితర గ్రామాలున్నాయి, ఇవన్నీ ఇరాదారాలుగా ఏర్పడిన గ్రామాలే!

ఆత్మకూరు తాలూకాలో చిరువెళ్ళలు రెండున్నాయి, ఒకటి బోయల చిరువెళ్ళు. మరొకటి అమీనా చిరువెళ్ళు. చిరు అంటే చిన్న; వేళ్ళు-ప్రవాహం కోయం చిరు

—కొరవ 10 పేజీలో

ciessenn's Phone: 3851
Accountancy Institute
LAKSHMIPURAM - NELLORE-2
Expert Coaching centre for
CA, ICWA, ACS, MBA, CAIIB, M.Com. &B.Com.
Success Guaranteed
Ch. Sreeman Narayan
B.COM. ACA GRAD.ICWA AGS
President.




Advance Booking



# నెల్లూరు జిల్లాలో ఎన్నికలు

## విమర్శకుడు

అభ్యర్థులు

జిల్లాలో పదకొండుస్థానాల వివిధ పార్టీలకు చెందిన అధికార అభ్యర్థులు వీరు-

నెల్లూరు: తె. వి. సుబ్బారెడ్డి (కాం) టి. రమేష్‌రెడ్డి (తె. దే.)

సర్వేపల్లి: తె. విజయకుమార్‌రెడ్డి (కాం), ఈ. రామకృష్ణారెడ్డి (తె. దే.)

కోవూరు: నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (తె. దే.), దేవకుమార్‌రెడ్డి (కాం)

అల్లూరు: జక్కా వెంకయ్య (సి పి. ఎం.), మోర్ల ఆనందరావు (కాం)

కావలి: బీద యానాదిరెడ్డి (కాం), ఎం. వెంకటరామరాజు (తె దే)

ఉదయగిరి: ఎం. రాజమోహన్‌రెడ్డి (కాం), తనేటి లక్ష్మీనరసింహం (తె దే)

ఆత్మకూరు: డాక్టర్ బి. సుందరరామరెడ్డి (కాం) ఎం. వెంకయ్యనాయుడు (బి జె పి)

రాపూరు: ఎం. వెంకటరమణనాయుడు (కాం), ఆనం రామనారాయణరెడ్డి (తె దే)

గూడూరు: డాక్టర్ ఎం. రమణయ్య (కాం), బల్లి దుర్గాప్రసాద్ (తె దే)

వెంకటగిరి: వి. బాలకృష్ణారెడ్డి (కాం), వి. రాజ్యలక్ష్మి కృష్ణయాచేంద్ర (తె దే)

సూళ్ళూరుపేట: వి. నాగయ్య (కాం), వి. చెంచయ్య (తె దే), సిపిఎం

### సూళ్ళూరుపేట అభ్యర్థి కనబడుటలేదు!

ఈరోజు (8 తేది) నామినేషన్లపర్వం ముగిసింది. నామినేషన్లలో చిత్ర విచిత్రాలు జరిగాయి. సూళ్ళూరుపేట కాంగ్రెస్ అభ్యర్థి నాగయ్య ఎవరో అసలు నామినేషన్ వెయ్యలేదట. పిట్ల వెంకట సుబ్బయ్య వేసివున్నారు. ఇక ఆయనే కాంగ్రెస్ అభ్యర్థి అవుతాడేమో చూడాలి.

### వెంకటరత్నంనాయుడా. వెంకటరమణనాయుడా?

రాపూరు అభ్యర్థి మస్వాల వెంకటరత్నంనాయుడు కాదు; ఆనిర్థారుగా పనిచేసిన వ్యక్తి రాజశిరోమణి కుమారుడు ఎం. వెంకటరమణనాయుడు అట. ఐతే తనకు టికెట్ ఇచ్చినవిషయమే అతనికి తెలియదట. పత్రికల్లో పేరు పొరపాటున వెంకటరత్నంనాయుడుకు బదులు వెంకటరమణనాయుడుగా వచ్చింది. మస్వాల వెంకటరత్నంనాయుడు అది తనపేరే అనుకొన్నాడో ఏమో నామినేషన్ వేశాడు. అసలు వెంకటరత్నంనాయుడే అభ్యర్థికాబోడు.

### ఇండిపెండెంట్లు

సర్వేపల్లిలో ఆనం భక్తవత్సలురెడ్డి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. అల్లూరులో బెజవాడ పాపిరెడ్డి సోదరుడు వరదరామరెడ్డి ఇండిపెండెంట్‌గా వేశారు. ఈ రెండు నియోజకవర్గాలలో పోటీ రక్తికట్టేటట్టుంది.

### నాదెండ్ల అభ్యర్థులు

నాదెండ్ల సొంతపార్టీ ప్రజాస్వామ్య తెలుగుదేశం తరపున మూడుస్థానాల్లో నామినేషన్లు వేశారు అవి - కోవూరులో కొల్లగూడూరు రావమ్మ, కావలిలో పాంపర్తి కోటయ్య, సర్వేపల్లిలో గట్టుపల్లి వెంకటశేషారెడ్డి.

### కవిత్రయజయంతులు

కవిత్రయజయంతులు 8 తేది నుంచి 11 తేది దాకా పురమందిరంలో జరుగుతాయి. 9 తేది నన్నయ జయంతిలో శ్రీ సముద్రాల లక్ష్మయ్య, 10 తేది ఎర్రన జయంతిలో శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి, 11 తేది తిక్కన జయంతిలో శ్రీ బెజ్జ వెంకటరమణయ్య ప్రసంగిస్తారు.

### సెనెట్ సభ్యత్వం

వి.ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ ఎన్. రాఘవరెడ్డి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యునిగా నియమించబడ్డారు రాఘవరెడ్డిగారికి మా అభినందనలు.

[మొదటి పేజీ కొరవ]

అభ్యర్థుల బాగోగులు జయాపజయాలు తెలుసుకొని నిర్ణయిస్తే, అది పోటీ అవుతుందిగాని, కంప్యూటరా అభ్యర్థుల నిర్ణయానికి ఆధారం? రాష్ట్రానికి ముఖ్యమొహం తెలియని వరాయి రాష్ట్రాలకు చెందిన పరిశీలకులా అభ్యర్థులను నిపారసు చేసేది?

తలలుపే నరికేస్తే ఇక ఎన్నికలెట్లా జరగాలి? జనార్దనరెడ్డికి టికెట్ నిరాకరించారు. జిల్లాకో పేరు: రాష్ట్రంలో కూడా ఒక ప్రైవసీతో నైపుణ్యంతో ఎన్నికలు నిర్వహించగల నాయకుడాయన; ఆయనకు టికెట్ ఇవ్వకపోవడం వల్ల నష్టం ఆయనకొక్కడికే కాదు; జిల్లాకు నష్టం; రాష్ట్రానికి నష్టం; మొత్తం కాంగ్రెస్‌పార్టీకే నష్టం. విశాఖజిల్లాలో ద్రోణంరాజు సత్యనారాయణలేకుండా, పశ్చిమగోదావరిజిల్లాలో మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి లేకుండా, గుంటూరుజిల్లాలో చేబ్రోలు హనుమయ్య, కాసు వెంకటకృష్ణారెడ్డి లేకుండా, కాంగ్రెస్ ఈ ఎన్నికలలో ఏమికావాలని అధిష్ఠానవర్గం ఆశిస్తుందో అర్థంకావటంలేదు. ఎన్నికలపోరాటంలో కాకలుతీరిన యోధులనిపించుకున్న తెలంగాణా నాయకులు వరోటి పుల్లారెడ్డి, మాణిక్యరావు వగైరాలను కాదన్నారు, ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జలీల్ కూడా టికెట్ ఇవ్వలేదు.

మంచోచెడో కాంగ్రెసుకు ఇన్నాళ్ళు బలంచేకూర్చినవారు. కాంగ్రెసును కష్టకాలంలో కూడా వదలకుండా నిలిచినవారు ఇప్పుడు పనికిరాకుండాపోయారా?

నాయకులు ఎత్తుపైయెత్తులు వేసి కావి మొత్తంమీద కాంగ్రెసును చిత్తుచేయడానికి కంకణంకట్టుకొన్నారా అనిపిస్తుంది జాబితాచూస్తుంటే. డాక్టర్ రాజశేఖరరెడ్డి పిసిసి అధ్యక్షుడేకావచ్చు; కాని తమ అభ్యర్థులను నిర్ణయించడంలో కీలకమైనపాత్ర వహించాల్సింది? అంజయ్య కేంద్రమంత్రి కావచ్చు; కాని తన రాజకీయవిషాన్నంతా ఈ జాబితామీద కక్కడానికి అవకాశంకల్పిస్తే ఇక పార్టీ ఏగంగలో కలవాలి?

ప్రజలతో సంబంధాలున్నవారు, కార్యకర్తలో మంచిపేరుగలవారి పేరు తెచ్చుకున్నవారు కాంగ్రెసుకు పనికి రాకుండాపోయారు. ఢిల్లీలో కూర్చొని లిస్టు తయారు చేయడంతో రాజ్యాంగం మారే చెల్లుబడి అయింది. ఎవరెంతమాత్రమో తెలుసుకోగల్గి, సరైన నిర్ణయం చేయగల సమర్థత లేకపోయింది అధిష్ఠానవర్గానికి. కాగితంమీద తప్ప కార్యరంగంలో లేని యూత్ కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ వగైరాల పేర అనామకులకు టికెట్లు పంచిపెట్టారు, ప్రజలకు ముఖ్యమొహం తెలియని అభ్యర్థులను ధరించి. దుమ్ముమీద వేసు కొని తిర్పడానికి ఏ నాయకుడు ముందుకొస్తాడు? రాజీవ్‌గాంధి వచ్చి కూచుంటాడా వాళ్ళను గెలిపించడానికి?

అందుకేమో ఓడిపోతేపోతివాలి; అధికారంలోకి తీసుకువాలి; దౌర్భాగ్యంతో పోటీపడాలి మంటీమాత్రం తప్పు దన్నం అంటీ లేనిదే ఈ ఎన్నికలలో పెగ్గలకష్టం అనీ తెలిసికూడా ఇట్లాంటి అభ్యర్థుల్ని నిర్ణయించడమంటే, ఇది వినాశకాలానికి పుట్టినవిపరీతబుద్ధేమో ననుకోవలసివస్తుంది. తెలుగుదేశంపార్టీ జాబితా అధ్వాన్నంగావుండడం, అసంతృప్తులు చెలరేగడంతో కాంగ్రెస్ పంట పండిందనుకున్నాము, కానీకాంగ్రెస్ అంతకంటే అధ్వాన్నపు జాబితాతయారుచేసి చేజేతులా అవకాశాన్ని జారవిడుచుకోబోతుందానిపిస్తుంది. ఒకసారిచేజారిన రాష్ట్రాన్ని తిరిగి సంపాదించుకోవాలంటే ఎంతకష్టమో తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటిరాష్ట్రాలను చూస్తే తెలుస్తుంది, తెలిసితెలిసిమళ్లీతప్పుచేస్తేఇకదిక్కెవరు?

——




ఆత్మకూరు నియోజకవర్గ ఓటరు మహాశయులకు



**విజ్ఞప్తి**

నిరాడంబరుడు, నిష్కళంకుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు

ఆత్మకూరు ఇందిరా కాంగ్రెసు అభ్యర్థి

# డాక్టరు బి. సుందరరామ రెడ్డిగారికి

హస్తం గుర్తుపై మీ పవిత్రమైన ఓటుముద్రవేసి అత్యధికమెజారిటీని చేకూర్చండి



దేశ సమైక్యతే మన ధ్యేయం-

దేశ అభివృద్ధే మన లక్ష్యం-

—ఆత్మకూరు నియోజకవర్గ ఇందిరా కాంగ్రెసు ఎన్నికల సంఘం.

# దీనావస్థలో వెంకటగిరి కాలేజి

తెలంగమేళాల, వందిరో బంగారువగలు, గడియారాలు వగైరా రు 13 వేల దొంగ సొత్తుకూడా లభించిందట. మొత్తం నాపుచేసుకున్నైన ఆ దొంగ కాశరి పేర మహేశయేదట.

## వెంకటగిరి కాలేజి దుస్థితి-ఎస్.ఎస్.ఎస్. శ్రమదానం

ఏ కోశాన ఉన్నాడో వె.వి. వరసింహా రావు, వెంకటగిరి కాలేజి వైస్యర్తికి తండ్రి కడి పెదుగా పిలపిస్తుంటారు, ఒక్క తెలవిలేని వాడేకాదు; వదిహేనేళ్ల కిందట వెంకటగిరీయు లెందరో, ముఖ్యంగా విద్యావంతులైన యువకులు. తమ కళలనలంబగా భావించుకున్న విద్యా వంస్థ విర్మాణం ఠగాలం. ఏ ధన వంతుడో కీర్తికోసం ఇచ్చిన విరాళంతో విర్మించిన కాలేజి కాదది. వెంకటగిరి యులు పోలేకట్టుకొని పైసా పైసా సేక రించి విర్మించారు కాలేజిని. కానీ నిలవు కోలేకపోయారు. కాలేజినైతేనేమిగాని పాలకవర్గంలో కలతలు కాలేజిని వీధి పాల్జేయడమే కాక, ప్రభుత్వపరంకూడా చేరాయి.

ప్రభుత్వ కాలాల అయిష్టతన్యాలైనా అదివాగువత్తు చేమోవనుకుంటే, మరింత ఎక్తుదానకంగా తయారైంది. భవనాలు లేవు, వ్యంపైలేషన్: విర్మాణం ప్రారంభం కూడా అయింది, మధ్యలో ఆగిపోయింది

జిల్లా వార్తలు
(6 వ పేజీ తరువాయి)

తర్వాత నిధులు మంజూరైనా విర్మాణం మాత్రం కొనసాగలేదు.

సొంత భవనం లేకపోవడమేకాదు; ఉన్న భవనంకూడా అంతంతమాత్రంగానే ఉంది. పంచాయితీ సమితికార్యాలయంలో కాలేజి తరగతులు జరుగుతూవుంది. దానికిరోడ్డు లేదు. దొంకలోపోవాలి. వాన కురిస్తే అడుసూలుకట; మురుగునీరు పరిగెత్తి పారుతుంటాయి. విద్యార్థులు ముక్కులు మూసుకొని 'ప్రాణాయామం' చేస్తూ కాలేజికి పోవాలి, అదికూడా కష్టసాధ్యంగా పోవాలి. ఆ మధ్య కాలేజి విద్యార్థులు వమ్మెచేశారు కానీ ఫలితం మాత్రం శూన్యం.

ఏనగి పేసారిపోయిన కాలేజి, ఇటీవల కాలేజి జాతీయ సేవా పథకం విద్యార్థులే పూనుకొని వారంరోజులు శ్రమదానంచేసి వర్షాకాలం రోడ్డు వేసుకొన్నారు; మురుగునీరు పోవడానికి కాల్వలు తవ్వుకొన్నారు; దారి శుభ్రం చేసుకున్నారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ బి. హనుమంతరావు పర్య వేక్షణలో ఈ శ్రమదానం జరిగింది. 'పూని ఏదైనను ఒకమేల్' చేసిచూపిన విద్యార్థులను అభినందించాలి.

## ఆత్మకూరు దొంగ దొరికాడు!

ఆత్మకూరు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎరువులవిభాగంలో 29 తేది రాత్రి జరిగిన దొంగతనం-ఎవరో కాదు, గోదాం ఇన్‌చార్జి వున్న క్యాషియరే-చెరువుపల్లె నాగయ్య చేసిందట, పోలీసుల దర్యాప్తులో నేరం ఒప్పుకొన్నాడట. ఐతే పోయినమొత్తం రూ 35 వేలుకాదు, రూ 17230 లు అంటున్నారు. డబ్బు అతని యింట్లో దొరికిందట. గట్టిసొత్తే!

## పేడూరు హత్యలో అరెస్టులు

పేడూరులో జనవరి 28 తేది జరిగిన వెంకయ్య హత్యకు సంబంధించి పద్నాలుగుమంది ముద్దాయిల్లో నల్గుర్ని అరెస్టు చేశారు. వారు తేలప్రోలు శ్రీనివాసులు, హరి, ఇతహా సుబ్రహ్మణ్యం, రవి.

ఇందులో హతుడు వెంకయ్యకు, అతని అల్లుడు రాధయ్యకు ఇంటిస్థలం తగాదా వుందని. అది హత్యకు దారితీసిందని మొదట అన్నారు కానీ అది నిజం కాదట. కట్నం యివ్వలేదనే నెపంతో రాధయ్య భార్యను వదిలేశాడట. ఆమె చెల్లెళ్లను రాధయ్య తమ్ముళ్లు గంధా చేస్తుంటే, ఎస్పికి ఫిర్యాదు చేయడం, అందుమీదట వాళ్లను ఇందుకూరుపేట పోలీసు అరెస్టు చేయడం, వాళ్లు బెయిల్ మీద విడుదలకావడం జరిగాయట. బెయిల్‌మీద తిరిగివచ్చిన తర్వాతకూడా వాళ్లు వెంకయ్య కుమార్తెను గంధా చేశారట. విచారించబోయిన వెంకయ్యను గొడ్డలితో నరికారట; అడ్డం పోయిన వాళ్లనుకూడా కొట్టారట. వెంకయ్య మద్రాసు హాస్పిటల్లో చనిపోయాడు; మిగతావారు కోలుకొంటున్నారట.

## పెతమన ఎరువుల ఫిర్యాదు

ఆత్మకూరు తాలూకా పెతమన, అంగలదొంపు గ్రామాల్లో సబ్సిడీ ఎరువుల, పురుగులమందుల సక్రమంగా పంపకంలేదని రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. వి. డి. ఓ. తనకురాపగా లిస్టు తయారుచేసుకొని తన యిష్ట ప్రకారం పంపకం చేస్తున్నాడని; భూమి లేనివారికికూడా ఏదో పత్యేనెంబరు వేసుకొని పంపకం చేసినట్లు రాస్తున్నాడని ఆరోపిస్తున్నారు.

దీ నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు-524 001

టెండర్ నోటీసు

నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు వరుసటి దిశయందు ప్రహరి గోడ కట్టుటకు తహరాత్తు భవనములకాలకే ఆమోదముపొందిన కంట్రాక్టర్లవద్దనుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇష్టపడిన కంట్రాక్టర్లు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకముదారునకు 18-2-85 తేదిలోగా పంపుకొనవచ్చును. క్రొత్తగా కట్టబోవు గోడ బేసుమట్టముమీద షుమారు 5 అడుగుల ఎత్తు వుండవలెను. ఇతర వివరములు బ్యాంకు పనిచేయు వేళలలో జెనరల్ మేనేజరుతో సంప్రదించవలెను. పని అంచనా విలువ రు. 20,000/- లు.

—సిహెచ్. నాగేశ్వరరావు, జనరల్ మేనేజరు,

# శ్రద్ధాంజలి



మా తండ్రి

**శ్రీ తోవగుంట వెంకటసుబ్బయ్యగారు**

31-1-85 తేది గురువారం స్వర్గస్థులైనారు.

**వారి ఉత్తరక్రియలు**

14-2-85 తేది గురువారం గూడూరు తాలూకా, లింగవరంలో మా స్వగృహమున జరుగును. కావున తెలుపవలెనది. వారికి దైవసాన్నిధ్యంలో శాంతికలగాలని ప్రార్థి .

కుమారులు

**శ్రీ తోవగుంట వెంకటరమణయ్య - రాధయ్య.**





నెల్లూరు నియోజకవర్గ ఓటర్లకు

★ విజ్ఞప్తి ★

దేశ సమైక్యత, దేశ అభివృద్ధే లక్ష్యంగా పాటుపడే ఇందిరా కాంగ్రెసు నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి, అందరికీ అందుబాటైన వ్యక్తి జిల్లా అభివృద్ధికి అహరహం పాటుపడుతున్న

# కె.వి. సుబ్బారెడ్డికి

హస్తం గుర్తుకే మీ ఓటు వేసి

అత్యధిక మెజారిటీని చేకూర్చవలసినదిగా కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అందరినీ విజ్ఞప్తి చేయుచున్నాము.

—నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇందిరా కాంగ్రెస్ ఎన్నికలసంఘం



Space Donated by : K. Chandrasekhara Reddy

Edited, Published by M. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore (A. P.)